నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023 | PEDDAPALLI | పేజీలు : 12
PAGES

## పుట్ట మధును గెలిపిస్తే.. మంథనిని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్త

ఈ రోజు మంథనిలో ఉన్న ప్రతి బీసీ బిడ్డకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్న. ఇప్పుడు ఓ బీసీ బిడ్డకు అవకాశం వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యతను చాటాలి. ప్రతి బలహీనవర్గాల ఇంట్లో చర్చ జరగాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుట్ట మధును గెలిపిస్తే ప్రత్యేక నిధి కింద వెయ్యి కోట్లు కేటాయిస్త. ఓ రోజంతా మంథనిలో ఉంట. నియోజకవర్గ అవసరాల మీద సమీక్ష పెడుదాం. ₹వెయ్యి కోట్లు ఖర్చు చేసి అన్ని రంగాల్లో తీర్చిదిద్దే బాధ్యత నాది. ఇది నా మాటగా కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రజలకు వివరించాలి.

**- మంథనిలో ముఖ్యమంత్రి కేసీఆర్**



## దాసరి మనోహర్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే.. అడిగినవన్నీ చేస్త

దాసరి మనోహర్‌రెడ్డి విద్యావంతుడు, దార్శనికుడు. పెద్దపల్లి జిల్లా కావాలని పట్టుపట్టి సాధించుకున్న వ్యక్తి. ఆయన ఎమ్మెల్యేగా లేకపోతే అసలు పెద్దపల్లి జిల్లా వచ్చేదా..? కరీంనగర్ – మంచిర్యాలకు మధ్య ఒక గ్రోత్ సెంటర్ రావాలని బాగా ఆలోచిస్తుంటే.. మనోహర్‌రెడ్డి నా దగ్గరికి వచ్చి పెద్దపల్లిని జిల్లా చేయాలని కోరిండు. కొట్లాడి మరీ సాధించుకున్నడు. ఆయన ఏనాడు వ్యక్తిగత పనుల కోసం అడుగలేదు. నిస్వార్థ పరుడైన మనోహర్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి. మీ ఎమ్మెల్యే అడిగినవన్నీ చాలా చిన్న అంశాలు. ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే ఆయన అడిగినవన్నీ చేస్త. మీ ఎమ్మెల్యే గెలుస్తడని ప్రతి సర్వేలో తేలిపోయింది. ఈ రోజు ఇంత పెద్ద సభతోనూ స్పష్టమవుతున్నది. దాసరి గెలిస్తే పెద్దపల్లి ఇంకా పెద్ద అభివృద్ధి చెందుతది.

**- పెద్దపల్లిలో ముఖ్యమంత్రి కేసీఆర్**



ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్




# జన జాతర

**మంథని, పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్**

..మధ్యపేజీలో





## అభివృద్ధి చేసిన.. ఆశీర్వదించండి

సీఎం కేసీఆర్ పెద్దపల్లిని జిల్లా కేంద్రంగా చేసి అపారమైన ప్రేమ చూపిండు. ఆయన సహకారంతో తొమ్మిదిన్నరేండ్లలో ₹10 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్త. ఇక్కడికి నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో రైతులు, మహిళలు, యువకులు వచ్చిన్రు. మీరంతా కారు గుర్తుకు ఓటేసి నన్ను మళ్లీ గెలిపించాలి. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలి. ఈ వేదికపై నుంచి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్న. పెద్దపల్లిలో బస్‌డిపో, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, కన్వెన్షన్ సెంటర్, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం, ఓ మంచి పార్కు ఏర్పాటు చేయాలి. ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి ₹50 కోట్లు కేటాయించాలి. కూనారం వ్యవసాయ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రవేశాలు కల్పించాలి. జిల్లా కేంద్రంలో ఐటీ సెంటర్‌ను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలి. ఆటోనగర్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలి. ఎలిగేడులో జూనియర్ కాలేజీ, పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి.

**- పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి**

## నేను మీ మట్టిబిడ్డను.. దీవించండి

సీఎం కేసీఆర్ సహకారంతో ఇంతటి స్థాయికి చేరుకున్న. మూడోసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిండు. ఈ గోదావరి సాక్షిగా చెబుతున్న. నేను మీ మట్టిలో పుట్టిన బిడ్డను. ఈ మట్టిలో పెరిగిన. ఇక్కడే చనిపోత. నన్ను ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి చేస్త. ఇక్కడ గొప్పగొప్ప నాయకులు పాలించిన్రు. కానీ ఏమీ చేయలె. రవాణా సౌకర్యంలేక 70 ఏండ్లలో మోదేడు గ్రామానికి ఒక్క ఎమ్మెల్యే కూడా వెళ్లలే. నేను సీఎం సహకారంతో ₹25కోట్ల వెచ్చించి రవాణా సౌకర్యం కల్పించిన. మారుమూల ప్రాంతాలైన మహదేవపూర్, పల్మెల, మహాముత్తారం, కాటారం మండలాల్లోని అనేక గ్రామాల్లో వంతెనలు, రహదారులు నిర్మించిన. ఎందరికో అన్నంపెట్టి ఆకలితీర్చిన. నిరుపేదలకు పెండ్లిళ్లు జేసిన. చదువులు చెప్పించిన.

**- మంథని ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

## గ్రామాల్లో చర్చ పెట్టండి..

# ఆలోచించి ఓటు వేయండి

మంథని ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుంచి తరలివచ్చిన అశేష జనవాహిని

- రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి
- అభ్యర్థి గుణగణాలనే కాదు, ఆ పార్టీని చూడండి
- ప్రజలకు ఏం చేసిందో గమనించండి
- అడుగకుండానే అన్నీ చేస్తున్నం
- బీసీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను దీవించండి
- దాసరి మనోహర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించండి
- అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తం
- మంథని, పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి

9లో..

'ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం. మీ తలరాతను మారుస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే ఆషామాషీగా ఓటు వేయద్దు. తమ్ముడు చెప్పాడనో.. బావ చెప్పాడనో వేయద్దు. విచక్షణతో ఆలోచించి, రాయి ఏదో.. రత్నం ఏదో తెలుసుకొని ఓటేయాలి. నేను మీకు చెప్పేది ఒక్కటే. ఎలక్షన్లు వస్తయి.. పోతయి. ఎవరో ఒకరు పోటీలో ఉంటరు. మంథనిలో బీఆర్ఎస్ నుంచి పుట్ట మధూకర్, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి ఉన్నరు. ఇతర పార్టీల నుంచి ఎల్లయ్యనో.. పుల్లయ్యనో ఉంటరు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రభుత్వం ఏర్పడుతది. అది ముఖ్యం కాదు. పోటీలో ఉన్న వ్యక్తి గుణగణాలు చూడాలి. తర్వాత వాళ్ల వెనుక ఉన్న ఆ పార్టీ చరిత్ర తెలుసుకోవాలి. ఇంతకుముందు ప్రజలకు మేలు జరిగే పనులు ఏమైనా చేసిందా..? రైతులు, వివిధ సబ్బండవర్గాల అభ్యున్నతికి పాటుపడిందా..? ఆలోచించాలి. మీ ఊళ్లో, బస్తీలో చర్చ జరగాలి. అప్పుడే ప్రజలు గెలవడం స్టార్ట్ అయితది' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. మంథని, పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై మాట్లాడారు. ఆయాచోట్ల అశేషంగా తరలివచ్చిన జనవాహినిని ఉద్దేశించి, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఓవైపు ఓటు హక్కు విలువను తెలియజేస్తూనే.. మరోవైపు ఆగమై ఓటు వస్తే జరిగే పరిణామాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు 24గంటల కరెంట్, రైతుబంధు, ధరణి వద్దంటున్నారని, అవి కావాలో.. వద్దో.. మీరే ఆలోచించాలని సూచించారు. నేను ఇక్కడ చెప్పే ముచ్చట్లపై మీరు గ్రామాల్లోకి వెళ్లి చర్చ పెట్టాలని, నిజమేదో.. అబద్ధమేదో తెలుసుకోవాలని, పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థులను దీవించాలని కోరారు.

**- కరీంనగర్, నవంబర్7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)**